COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 07 ఆగస్టు, 2023.**

# నిరాశపరచిన ముఖ్యమంత్రి వరద ప్రాంతాల పర్యటన

అల్లూరి జిల్లా కూనవరం, ఏలూరు జిల్లా కుక్కునూరులలో ముఖ్యమంత్రి వరద ప్రాంతాల పర్యటన నిరాశపరిచింది. గతంలో చెప్పిన విషయాలనే మరలా ప్రస్తావించారు తప్ప కొత్తదనమేదీ లేదు. 41.5 కాంటూరు వద్ద అదనంగా 32గ్రామాలను మొదట ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రిందిన చేరుస్తున్నామని చెబుతున్నారు. కానీ గత సంవత్సరం వరదల్లో 37 మీటర్లకే 193 గ్రామాలు మునిగాయని ప్రజలు ఎంత ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చెవికెక్కడం లేదు. 41.5 మీటర్ల ఎత్తు వరకు మునిగే గ్రామాలదే తన బాధ్యత అని చెబుతున్న ముఖ్యమంత్రి 41 మీటర్లలోపు మునిగిన గ్రామాల గురించి ఎందుకు పట్టించుకోవడం లేదు. గత సంవత్సరం వచ్చిన వరదలకు పునరావాస కాలనీలే మునిగిపోయాయనే అంశం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా? కాబట్టి తప్పుడు తడకల కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా 1986, 2022 వరదల ఆధారంగా పునరావాసం కల్పించాలి. కాంటూరు లెక్కలే తప్పని లిడార్ సర్వే రుజువు చేసింది. వరదల ఆధారంగా తిరిగి పరిశీలన చేసి అన్ని మునక గ్రామాలకు పునరావాసం కల్పించాలి. డ్యాం నిర్మాణంకోసం ఉదారంగా నిధులిస్తున్న ప్రభుత్వాలు నిర్వాసితులకు ఎందుకు ఇవ్వరు? కాంట్రాక్టర్లకు ఒకచట్టం, నిర్వాసితులకు మరోచట్టం ఉందా?

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అనేక మందిని గృహ నిర్బంధంలో ఉంచి ఎంపిక చేయబడిన వారిని సభకు తరలించి చప్పట్లు కొట్టించుకోవడం అవమానకరం. వరద వచ్చిన ప్రాంతాలలో అరకొర సౌకర్యాలు కల్పించి, అధికారులను మెచ్చుతట్టడానికి వచ్చానని చెప్పడం దుస్సాహం. నిధులివ్వకుండా అధికారులు ఏంచేయగలరు? ప్రభుత్వ వ్యతిరేకతను అధికారుల మీదకు నెట్టివేయాలని చూడడం క్షంతవ్యం కాదు.

ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకొని న్యాయమైన సహాయం ప్రజలకు అందేటట్లు చూడాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి